




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి : 3 సంచిక : 95 పేజీలు : 8

గురువారం, జూన్ 22, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

### ఎన్నాళ్లకెన్నాళ్లకు టీ కాంగ్రెస్‌లో

# మళ్లీ చేరికలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):**
తెలంగాణ కాంగ్రెస్‌కు మంచి రోజులు రాబోతున్నాయా.. అసెంబ్లీ ఎన్నికల వేళ చేరికలకు నేతలు ఉత్సాహం చూపుతున్నారా అంటే అవుననే సమాధాన వస్తోంది ఆ పార్టీ నేతల నుంచి. 2009 తర్వాత కాంగ్రెస్ నుంచి పోవడం తప్ప చేరిన దాఖలాలు లేవు. 2004, 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. 2004లో బీఆర్‌ఎస్ అలియాస్ టీఆర్‌ఎస్‌కు ఉన్న 11 మంది ఎమ్మెల్యేలు నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరారు. ఇద్దరు మంత్రులు కూడా అయ్యారు. తర్వాత కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారు. కానీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపారు. 2009 ఎన్నికల తర్వాత ఇదే పరిస్థితి. ఇక ఆ తర్వాత వైఎస్సార్ హఠాన్మరణం, మరణం తెలంగాణ ఉద్యమం ఊపందుకోవడం కారణంగా కాంగ్రెస్‌లో చేరికలు ఆగిపోయాయి.

మిగితా 2వ పేజీ లో...

### ఆత్మ సాక్షిగా కూడా అబద్ధం చెప్పే నీకు ఆధ్యాత్మికత ఇంకెక్కడిది?

# కేసీఆర్‌పై బండి ఫైర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):**
తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ రాష్ట్రంలో రాజకీయ వాతావరణం హీటెక్కుతోంది. నేతలు ఘాటు వ్యాఖ్యలతో ఒకరిపై ఒకరి విమర్శలు గుప్పించుకుంటున్నారు. తాజాగా తెలంగాణ సీఎం కేసీఆర్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఓ రేంజ్‌లో ఫైరయ్యారు. ట్విట్టర్ వేదికగా సీఎంపై విమర్శనాస్త్రాలు సంధించారు. భయంకర హిందువునని ప్రగల్బాలు పలుకుతూ అబద్ధాలు చెబుతావంటూ సీఎంపై మండిపడ్డారు. 'హిందూ గాళ్ళు, బొంద గాళ్ళు అంటూ దుర్భాషలు భయంకర హిందువుని నేనంటూ ప్రగల్భాలు యాదాద్రేమో మీకు పెట్టుబడి.. కొండగట్టు, ధర్మపురి, వేములవాడ, కొమురవెల్లి, బాసర, భద్రాద్రి, జోగులాంబ ఆలయాలకు నిధుల కేటాయింపేమో మొక్కుబడి కోట్లకు కోట్లు ఇస్తాననే మాటలే తప్ప చేతలు లేవు. భారతీయ సనాతన ధర్మాన్ని పక్కన పెడతావు. ఈ ధర్మాన్ని తిట్టేవాన్ని తలపైకెత్తుకుంటావు. ఆత్మ సాక్షిగా కూడా అబద్ధమే చెప్పే నీకు ఆధ్యాత్మికత ఇంకెక్కడిది ?' అంటూ సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ పరోక్షంగా విమర్శలు చేశారు.



**అగ్రనేతలతో బండి సంజయ్ వరుస సమావేశాలు**

ఇక రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యంగా బండి సంజయ్ కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఢిల్లీలో పార్టీ అగ్రనేతలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, పరిణామాలపై పార్టీ నేతలతో ఆయన చర్చించారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవటంతో తెలంగాణలో ఆ ప్రభావం పడిందని కాషాయ పార్టీ కాస్త వెనుకబడిందనే టాక్ వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ రేస్‌లోకి వచ్చిందని అందుకే ఇతర పార్టీలకు చెందిన నేతలు హస్తం వైపు మ్నొగ్గు చూపుతున్నారనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో బీజేపీని మళ్లీ ట్రాక్‌లోకి తీసుకొచ్చేందుకు సంజయ్ ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా.. రాష్ట్రంలో బీజేపీ అగ్ర నేతల పర్యటనలు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ విషయాలపై కూడా సంజయ్ బీజేపీ నేతలతో చర్చించినట్లు సమాచారం. ఈ నెల 25న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణ పర్యటనకు రానున్నారు. ఈ నెలాఖరున కేంద్ర మంత్రి అమిత్ షా సభ ఏర్పాటుకు ప్లాన్ చేశారు. విదేశీ పర్యటన అనంతరం ప్రధాని మోదీ పర్యటన కూడా ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్ అగ్రనేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు.

### ఇంజినీర్ చెంప చెల్లుమనిపించిన...

# మహిళా ఎమ్మెల్యే



- మీరా భయందర్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత
- అధికారుల తీరుపై మండిపడిన మహిళా ఎమ్మెల్యే
- తొందరపాటు ఎందుకని ఇంజినీర్లపై ఆగ్రహం

**ముంబై (ప్రశ్న న్యూస్):**
ప్రభుత్వ అధికారిపై ఓ మహిళా ఎమ్మెల్యే చేయి చేసుకోవడం తీవ్ర దుమారం రేగుతోంది. మహారాష్ట్రలోని ఠానే జిల్లా మీరా భయందర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గీతా భరత్ జైన్ జూనియర్ సివిల్ ఇంజినీర్ కాలర్ పట్టుకుని చెంప వాయించారు. మీరా భయందర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కొన్ని నిర్మాణాలను కూల్చివేయడంతో వర్షాకాలం ముందు చిన్నారులతో పాటు కొందరు రోడ్డున పడ్డారంటూ ఆమె ఆగ్రహానికి లోనయ్యారు. నిర్మాణాలను ఎలా ధ్వంసం చేస్తారంటూ అక్కడ ఉన్న ఇద్దరు ఇంజినీర్లను ఎమ్మెల్యే నిలదీశారు. ఈ క్రమంలోనే ఓ సివిల్ ఇంజినీర్‌పై ఆమె చేయిచేసుకున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే, ఆమె మాత్రం తన చర్యలను సమర్థించుకోవడం గమనార్హం. ఎటువంటి శిక్షకైనా తాను సిద్ధమేనని అని స్పష్టం చేశారు. నిర్మాణాలు కూల్చివేయడంతో చాలా మంది రోడ్డున పడితే అధికారులు నవ్వుకోవడం చూసి తాను భరించలేకపోయానని అన్నారు. 'బాధితులు తమ కష్టాలను చెప్పుకుంటుంటే అధికారి నవ్వడం చూసి నేను నియంత్రణ కోల్పోయాను.. తమ ఇంటిని కూల్చివేయడం చూసిన మహిళలు ఏడుస్తుంటే సంబంధిత అధికారి వారిని చూసి నవ్వుతున్నారు. నా చర్య అతనికి సహజమైన ప్రతిచర్య' అని ఆమె పేర్కొన్నారు. అయితే, తన చర్య చట్టవిరుద్ధమేనని అంగీకరించారు.

మిగితా 2వ పేజీ లో...

# మద్దతు కావాలి కానీ పొత్తులొద్దు

### - ఏపీ బీజేపీకి ఈ కష్టం దేనికి.?




**అమరావతి (ప్రశ్న న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీకి ప్రత్యర్థులు ఎవరూ లేరు. అందరూ మిత్రులే. జనసేన పార్టీ నేరుగా పొత్తులో ఉంది. కానీ అది పేరుకే. కానీ కలిసి పోటీ చేస్తామని మాత్రం చెప్పడం లేదు. దేశం కోసం బీజేపీకి మద్దతిస్తామని .. వైఎస్ఆర్‌సీపీ నేతలు బహిరంగంగా ప్రకటిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ బీజేపీ పెద్దలు వచ్చి తీవ్ర విమర్శలు చేసినా వారు బీజేపీకే మద్దతంటున్నారు. బీజేపీ పెద్దలు అన్న మాటల వారివి కావని టీడీపీ మాటలని కవర్ చేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ బీజేపీతో సఖ్యతగా ఉంటోంది కానీ.. పొత్తుల గురించి మాట్లాడటం లేదు.
దీంతో ఏపీ బీజేపీ అర్థం కాని రాజకీయం చేయాల్సి వస్తోంది. దీంతో ఎంత కష్టపడినా ఫలితం లేకుండా పోతోంది.

మిగితా 2వ పేజీ లో...

# కేసీఆర్‌ను దించేందుకు ఇది పునాది



### - పొంగులేటితో ముగిసిన రేవంత్ భేటీ

**ఖమ్మం (ప్రశ్న న్యూస్):**
కేసీఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ కోసం పునాదులు వేయడానికి తాము పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశామని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు పట్టిన గులాబీ చీడను వదిలించడానికి ఏఐసీసీ ఆదేశాల మేరకు తనతో పాటు పార్టీ ఇతర సీనియర్ నాయకులందరూ కలిసి పొంగులేటి శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించామని తెలిపారు. కేసీఆర్ ను ఎలా గద్దె దించాలనే విషయంలో అందరం కలిసి చర్చించుకున్నామని తెలిపారు. హైదరాబాద్ లోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసానికి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఇతర సీనియర్ నేతలు కలిసి దాదాపు 2 గంటల పాటు చర్చలు జరిపారు.

మిగితా 2వ పేజీ లో...

### ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో సీట్లతో

# కోట్ల దందా

### - ఈడీ సోదాల్లో గుట్టంతా బయటకు వస్తోందా?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):**
తెలంగాణలోని పది ప్రైవేటు మెడికల్ కాలేజీలు నలభై ఐదు సీట్లు బ్లాక్ చేసి ఒక్కో సీటును కోట్లకు అమ్ముకున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. మెడికల్ కాలేజీలపై ఇలాంటి ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. అయితే ఈడీ ఇప్పుడు సోదాలు ప్రారంభించడంతో మరోసారి చర్చనీయాంశం అవుతోంది. తెలంగాణలో మొత్తం పది మెడికల్ కాలేజీల్లో ఈడీ అధికారులు ఒకే సారి సోదాలు నిర్వహిస్తున్నారు.




హైదరాబాద్ తో పాటు 15 ప్రాంతాల్లో 11 బృందాలుగా విడిపోయి ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. కామినేని , ఎస్వీఎస్ , ప్రతిమ , మమతా మెడికల్ కాలేజీల్లోనూ సోదాలు చేస్తున్నారు.

**- మెడికల్ కాలేజీల యాజమాన్యాల ఇళ్లలోనూ సోదాలు**

మొత్తం పది మెడికల్ కాలేజీల యాజమాన్యాల ఇళ్లలోనూ సోదాలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ఎస్వీఎస్ మెడికల్ కాలేజీ, మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీ, ప్రతిమా కార్పొరేట్ కార్యాలయాల్లో జరుగుతున్నాయి ప్రతిమా గ్రూప్‌కి చెందిన ఆర్థిక లావాదేవీలను కూడా బయటకు తీస్తున్నారు.

మిగితా 2వ పేజీ లో...

# 18 మంది ఎమ్మెల్యేలకు జగన్ వార్నింగ్



### - గడప గడపకూ వర్క్‌షాప్‌లో సీఎం జగన్ సీరియస్

**అమరావతి (ప్రశ్న న్యూస్):**
గడపగడపకు మన ప్రభుత్వం వర్క్ షాప్‌లో 18 మంది ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం జగన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాయంలో గడపగడపకు మన ప్రభుత్వం వర్కుషాప్ జరిగింది. ఇందులో ఎమ్మెల్యేలు, మంత్రులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో ఆర్డినేటర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్షించిన సీఎం... 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వీరందరని త్వరలోనే వ్యక్తిగతంగా పిలిచి చెబుతాను.. అప్పటికీ పనితీరు మార్చుకోపోతే నా నిర్ణయం నేను తీసుకుంటానని జగన్ హెచ్చరించారు.

**- సగం మంది ఎమ్మెల్యేల గ్రాఫ్ పెరగాల్సిందేనని స్పష్టం**

మిగతా వాళ్లలో కూడా దాదాపుగా సగం మంది పనితీరు మెరుగుపరుచుకోవాల్సిందేనని సీఎం జగన్ స్పష్టం చేశారు. పనితీరు బాగుంటేనే ఎమ్మెల్యేలను కొనసాగిస్తాం. పనితీరు బాగోలేకపోతే కొనసాగించడం పార్టీకి నష్టమవుతుంది. ఇప్పటి వరకూ చేసిన సర్వే వివరాలన్నీ నా వద్ద ఉన్నాయి. ఇక్కడి నుంచి చేసే సర్వేలో మీ గ్రాఫ్‌లు పెరగాల్సిందేనని స్పష్టం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మీరు గ్రాఫ్ పెరిగేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. మీరు ప్రతి ఇంటికీ వెళితే గ్రాఫ్ పెరుగుతుంది లేకపోతే మీ గ్రాఫ్ పెరగదని జగన్ స్పష్టం చేశారు.

మిగితా 2వ పేజీ లో...

# ప్రజారోగ్య సంరక్షణ కోసం ద్విముఖ వ్యూహం అనుసరించాం : మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్ : పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఏడు రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు, విపత్తు నిర్వహణ అధికారులతో కేంద్ర వైద్యారోగ్య శాఖ నిర్వహించిన సమీక్షలో రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో హెల్త్ సెక్రెటరీ రిజ్వి, కుటుంబ ఆరోగ్య సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేత మహంతి పాల్గొన్నారు. ఈ సందర్బంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి మంత్రి హరీశ్ రావు వివరించారు. పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల ప్రభావం నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ముందస్తుగా అప్రమత్తమై ప్రజారోగ్య సంరక్షణ కోసం ద్విముఖ వ్యూహం అనుసరించిందన్నారు. మార్చి మొదటి వారంలో సమీక్ష నిర్వహించి, జిల్లాకు ఇద్దరు చొప్పున వైద్యాధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. వీరి ద్వారా సబ్ సెంటర్, పీహెచ్‌సీ సహా అన్ని ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య సిబ్బందికి జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పబ్లిక్ హెల్త్ రెస్పాన్స్, హాస్పిటల్ రెస్పాన్స్ వ్యవస్థలను సంసిద్ధం చేసినట్లు చెప్పారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కలిగేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ సహా అన్ని ఆస్పత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం సహా, అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, భవన నిర్మాణ ప్రాంతాలు, ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో నీడ, నీటి వసతి ఉండేలా చూడటం జరిగిందన్నారు. వడ దెబ్బ తగిలిన పెద్దలు, చిన్నారులకు చికిత్స అందించేలా సంసిద్ధం చేసినట్లు చెప్పారు.

ప్రత్యేకంగా వార్డులు, ఐసియూ బెడ్స్ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 108 అంబులెన్సు అందుబాటులో ఉంచి, తక్షణం వైద్య సహాయం అందేలా అంబులెన్స్‌లో అవసరమైన మందులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రాథమిక కేంద్రాల్లో ఐవీ ఫ్లూయిడ్స్, ఓఆర్ఎస్, ఇతర మందులు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, వాతావరణ శాఖ సకాలంలో అప్రమత్తం చేయడం వల్ల అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవడం మరింత వేగవంతం అవుతుందన్నారు.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు టీ కాంగ్రెస్‌లో మళ్లీ చేరికలు

మొదటి పేజీ తరువాయి

2014 ఎన్నికల తర్వాత అయితే కాంగ్రెస్ నుంచే నేతలు, ఎమ్మెల్యేలు వెళ్లిపోవడం మొదలైంది. దాదాపు పదేళ్లుగా ఆ పార్టీ రోజురోజుకూ పతనమవుతూ వచ్చింది. ఎట్టకేలకు మళ్లీ పార్టీలో చేరికకు డిమాండ్ ఏర్పడింది. కర్ణాటక ఎన్నికల తర్వాత పార్టీలో చేరేందుకు వివిధ పార్టీల్లోని నేతలు ఆసక్తి చూపుతున్నారు.

**– దశాబ్దం తర్వాత**

పార్టీ నుంచి పోవడమే కానీ.. వచ్చి చేరేవారు లేకం కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా డీలా పడిపోయింది. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఆ పార్టీలో చేరికలకు డిమాండ్ పెరుగుతోంది. గతంలో ఎవరైనా చేరాలంటేం ముందుగా కాంగ్రెస్ నేతలే బతిమాలుకునేవాళ్ల. వాళ్లు పెట్టే డిమాండ్లకు అంగీకరించి పార్టీలో చేర్చుకునేవారు. కానీ ఇప్పుడు చాలా మంది వస్తామని.. కబురు చేస్తున్నారు వారిలో చాలా మంది టిక్కెట్ హామీ కోరుతున్నప్పటికీ పరిస్థితిని బట్టి సర్దుకుపోవడానికి కూడా రెడీ అవుతున్నారు.

**– కాంగ్రెస్‌లోకి ఇద్దరు ఎమ్మెల్సీలు**

అధికార బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లోచేరడానికి సిద్ధమయ్యారు. ఈమేరకు ఇప్పటికే సంప్రదింపులు జరిపారు. త్వరలోనే ముహూర్తం ఫిక్స్ చేయనున్నారు. ఇక ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పట్టున్న మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయి. ఆయన గతంలో రేవంత్‌రెడ్డిని ఓడించడానికి కొడంగల్‌పై దృష్టి పెట్టి తన సీట్లో ఓడిపోయారు. కొడంగల్‌లో తమ్ముడ్ని గెలిపించుకున్నారు. అదే మైనస్ అయింది. అక్కడ్నుంచి గెలిచిన పైలట్ రోహిత్‌రెడ్డిని బీఆర్ఎస్ లో చేర్చుకున్న కేసీఆర్ ఆయనకే టిక్కెట్ కన్‌ఫార్మ్ చేశారు. దీంతో పట్నంకు పార్టీ మారక తప్పని పరిస్థితి. బీఆర్ఎస్‌లో టిక్కెట్ చాన్స్ లేని బలమైన నేతలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.

**– రాహుల్ సమక్షంలో**

రాహుల్ గాంధీం వచ్చే నెలలో తెలంగాణ పర్యటనకు రానున్నారు. రాహుల్ సమక్షంలో భారీగా చేరికలకు రేవంత్ ప్లాన్ చేస్తున్నారు. మల్లు రవి నేతృత్వంలో ఓ కమిటీని రేవంత్ నియమించారు. ఈ కమిటీ.. చేరే వారి జాబితాను రెడీ చేస్తోంది. చాలా రోజులుగా పార్టీ నుంచి పోతున్న వాళ్లే కానీ వస్తామని చెప్పి మరీ బతిమాలుకుటున్న పరిస్థితి రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది.

# ఇంజినీర్ చెంప చెల్లుమనిపించిన మహిళా ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి

జూనియర్ సివిల్ ఇంజనీర్లు ధ్వంసం చేసిన ఇంటిలో కొంత భాగం మాత్రమే చట్టవిరుద్ధమని, దాని నివాసులు తొలగిస్తామని హామీ ఇచ్చారని జైన్ చెప్పారు. 'అక్రమ నిర్మాణం బిల్డర్‌కు అడ్డంకిగా ఉంది.. ఏ ప్రభుత్వ సౌకర్యానికి లేదా రహదారికి కాదు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు అక్కడికి వెళ్లి, అక్రమ భాగాన్ని కూల్చివేయడానికి బదులుగా వారు మొత్తం ఇంటిని ధ్వంసం చేశారు' అని ఆమె చెప్పారు. చట్టపరమైన లేదా చట్టవిరుద్ధమైన ఇంటిని ముందుగానే లేదా వర్షాకాలంలో కూల్చివేయకూడదని సూచించే ప్రభుత్వ తీర్మానాన్ని జైన్ ప్రస్తావించారు. 'నేను ఈ తీర్మానం గురించి అధికారులకు చెప్పాను.. 5 రోజుల కిందట ముందుకు వెళ్లొద్దని కోరాను. ఈ ఆర్డర్ ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి అమలులోకి వస్తుంది. అయినప్పటికీ, వారు ముందుకు వెళ్లి కొన్ని రోజుల కిందట ఇళ్లను కూల్చివేశారు' అని ఆమె పేర్కొంది. తమ ఇంటి కూల్చివేతను వ్యతిరేకిస్తున్న మహిళలను జుట్టు పట్టుకుని అధికారులు లాగారని జైన్ ఆరోపించారు. ఇద్దరు ఇంజనీర్లు బిల్డర్ల సహకారంతో ప్రైవేట్ స్థలంలో కూల్చివేత పనులు చేపడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 'ఈ అంశాన్ని నేను అసెంబ్లీలో లేవనెత్తుతాను. నాపై ఆయన (చెంపదెబ్బ తగిలిన ఇంజనీర్) కేసు పెట్టనివ్వండి. దానిని ఎదుర్కొనేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. మున్సిపల్ అధికారులు ప్రైవేట్ భూమిలో నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయడాన్ని ఎలా సహించగలం?' అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇక, గతంలో బీజేపీ నుంచి మేయర్‌గా మేయర్‌గా పనిచేసిన గీతా భరత్.. 2019 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. అనంతరం ఉద్ధవ్ నాయకత్వంలోని మహావికాస్ అఘాడీకి మద్దతు ఇచ్చారు. షిండే తిరుగుబాటుతో ప్రస్తుతం ఆమె బీజేపీ–శివసేన (షిండే) ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారు.

# మద్దతు కావాలి కానీ పొత్తులొద్దు

మొదటి పేజీ తరువాయి

**– కలిసి పోటీ చేస్తే ముస్లిం ఓట్లు మైనస్ అవుతాయనుకుంటున్న పవన్**

భారతీయ జనతా పార్టీతో కలిసి పోటీ చేసే విషయంలో పవన్ కల్యాణ్ అంత ఆసక్తిగా లేరు. ఇప్పుడు పొత్తుల గురించి మాట్లాడటం లేదు. కానీ గతంలో టీడీపీ, బీజేపీతో కలిసి పోటీ చేస్తామని.. ఒప్పుకోకపోతే ఒప్పిస్తామన్న ప్రకటనలు కూడా చేశారు. అయితే ఒక్క బీజేపీతో కలిసి పోటీ చేసే విషయంలో ఆయన సానుకూలంగా లేరు. అలా ఉంటే ఈ పాటికి రెండు పార్టీలు కలిసి రాజకీయ ప్రయాణం చేస్తూ ఉండేవి. పైగా ముస్లింలతో మాట్లాడినప్పుడు పవన్ కల్యాణ్ బీజేపీ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. ముస్లింలకు బీజేపీ వైపు నుంచి ఇబ్బంది వస్తే.. తాను ఊరుకోనన్నారు. అవి ఎలాంటి ఇబ్బందులో చెప్పలేదు కానీ.. ఆ పార్టీతో ఉంటే ముస్లింలు ఓట్లు వేయరన్న అభిప్రాయం మాత్రం పరోక్షంగా వ్యక్తం చేశారని అనుకుంటున్నారు.

**– పరోక్షంగా మద్దతు కనీసం న్యూట్రల్ గా ఉంటే చాలనుకుంటున్న టీడీపీ**

భారతీయ జనతా పార్టీ విషయంలో టీడీపీ వ్యతిరేకంగా లేదు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి మేలు చేయలేదు కాబట్టి వ్యతిరేకించి .. పోరాటం ఆ పార్టీ మీదే అన్నట్లుగా రాజకీయ వ్యూహం అమలు చేశారు. అది రివర్స్ అయింది. ఇప్పుడు ఆ పార్టీపై పోరాడాల్సిన అవసరం కనిపించడం లేదు. అందుకే చంద్రబాబు సానుకూలంగా మాట్లాడుతున్నరు. కానీ పొత్తుల దగ్గరకు వచ్చే సరికి స్పందించడం లేదు. బీజేపీకి ప్రస్తుతం ఒక్క శాతం ఓటు బ్యాంక్ కూడా లేదు. అందుకే.. సీట్లు ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉండదని అనుకుంటున్నారు. కానీ బీజేపీ మద్దతు కోరుకుంటున్నారు. మద్దతు ఇవ్వకపోయినా పర్వాలేదు.. వైసీపీ విషయంలో సానుకూలంగా ఉండకుండా న్యూట్రల్ గా ఉండాలంటున్నారు. బీజేపీ నుంచి టీడీపీ ప్రస్తుతం కోరుకుంటున్నది అదే.

**– అంతా తెరవెనుక సహకారాలు చాలనుకుంటున్న వైసీపీ**

ఇక బీజేపీ పెద్దలు తీవ్రమైన ఆరోపణలు చేసినా సరే తాము బీజేపీకే మద్దతు ఇస్తాం అనే రాజకీయ చక్రబంధంలో వైఎస్ఆర్‌సీపీ ఉంది. షరతుల్లేకుండా మద్దతిస్తున్న తమపై బీజేపీ ఎటాక్ చేయదని గట్టి నమ్మకంతో ఉన్నారు. విమర్శలు ఎన్ని చేసినా పాలనా పరంగా సహకరిస్తారని అనుకుంటున్నారు. ఈ విషయంలో బీజేపీ ఇప్పటి వరకూ వైసీపీని ఇబ్బంది పెట్టలేదు. కానీ బీజేపీతో పొత్తు పెట్టుకునేందుకు వైసీపీ అంగీకరించే అవకాశం లేదు. ఎందుకంటే ఆ పార్టీ కోర్ ఓటు బ్యాంక్ దూరమయ్యే ప్రమదం ఉంది. ఎలా చూసినా ఏపీలో బీజేపీని ఎవరూ వ్యతిరేకించడం లేదు. అందరూ అభిమానిస్తున్నారు. కానీ అది ఓట్లు వేయడానికి కాదు. కేంద్రంలో ఉన్న అధికారాన్ని చూసి. అయితే ఈ రాజకీయ పద్మవ్యూహంలో ఎలా ముందుకెళ్లాలో బీజేపీ తేల్చుకోలేకపోతోంది.

# ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో సీట్లతో కోట్ల దందా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ నగరంతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఈడీ రైడ్స్ జరుగుతున్నాయి. ముంబైలో BMC కేంద్రంగా జరిగిన అక్రమాలపై దేశవ్యాప్తంగా ఈడి సోదాలు నిర్వహిస్తోంది. కోవిడ్ సమయంలో హైదరాబాద్ హాస్పిటల్స్ నుండి ముంబై బీఎంసి కు మెడికల్ కిట్స్ సప్లై అయిన క్రమంలో జరిగిన అక్రమాలు ఈ సోదాలకు కారణంగా తెలుస్తోంది.

**– సీట్లు బ్లాక్ చేసి కోట్లకు అమ్ముకున్నారా?**

భారీగా నిధులు మళ్లింపు జరిగినట్టు ఈడి అభియోగంతో ఈ దాడులు జరుగుతున్నాయి. మెడికల్ కాలేజీల్లో భారీగ అవకతవకలు జరిగాయని మరి ముఖ్యంగా ఫీజుల వసూళ్ల విషయంలో అక్రమాలు జరిగాయని తెలుస్తోంది. హైదరాబాద్ మెడికల్ కాలేజీలకు సంబంధించిన సంస్థలు రూ.12వేల కోట్ల స్కామ్ లో ఇరుక్కున్నట్లుగా తెలుస్తోంది. కొన్నాళ్ల కిందట ఐటీ అధికారులు తెలంగాణ మంత్రి మల్లారెడ్డికి చెందిన ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లో సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో మెడికల్ సీట్ల కోసం అనధికారికంగా పెద్ద ఎత్తున నగదు తీసుకున్నారని వాటిపై దర్యాప్తు చేయాలని ఈడీకి ఐటీ అధికారులు లేఖ రాశారు. కానీ ఇప్పటి వరకూ ఈడీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**– సుదీర్ఘంగా సోదాలు చేసే అవకాశం**

ఐటీ అధికారులు రాసిన లేఖల ఆధారంగా ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారా లేకపోతే ముంపై బీఎంసీ స్కామ్ ఆధారాంగా అన్నది తెలియాల్సి ఉంది. మెడికల్ కాలేజీలకు సంబంధించిన వ్యవహారం కావడంతో సుదీర్ఘంగా సోదాలు ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## ఆదిపురుష్ సినిమాలో హనుమంతుడి డైలాగులకు సవరణ..

# ఏమని మార్చారంటే..!



ముంబై: ఆదిపురుష్ సినిమా విడుదలైనప్పటి నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ సినిమాలోని డైలాగుల విషయంలో, పాత్రలను మలిచిన తీరు విషయంలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా హనుమంతుడి పాత్రతో చిల్లర మాటలు అనిపించడంపై జనం ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో ఆదిపురుష్ మూవీ మేకర్స్ హనుమంతుడి డైలాగులకు సవరణలు చేశారు. మార్చిన డైలాగులతో ఉన్న వీడియో ట్విటర్‌లో చక్కర్లు కొడుతున్నది.


ఆదిపురుష్ సినిమా హిందీ వెర్షన్‌లో లంకా దహనం సందర్భంగా హనుమంతుడు ఇంద్రజిత్తుతో చెప్పే డైలాగులపై తీవ్ర విమర్శలు వచ్చాయి. 'కప్డా తేరీ బాప్ కా, తేల్ తేరీ బాప్ కా, అగ్ బీ తేరీ బాప్ కా, జలేగీ బీ తేరి బాప్ హై' (వస్త్రం నీ అయ్యదే, నూనె నీ అయ్యదే, నిప్పు నీ అయ్యదే, ఇప్పుడు తగులబడేది కూడా నీ అయ్యే) అని హనుమంతుడి చేత ఇంద్రజిత్తుకు చెప్పించడాన్ని పలువురు తప్పుపట్టారు. దాంతో ఆ డైలాగులను ఇప్పుడు మార్చేశారు. 'కప్డా తేరీ లంకా కా, తేల్ తేరీ లంకా కా, అగ్ బీ తేరీ లంకా కా, జలేగీ బీ తేరి లంకా హై' (వస్త్రం నీ లంకదే, నూనె నీ లంకదే, నిప్పు నీ లంకదే, ఇప్పుడు తగులబడేది కూడా నీ లంకే) అని సవరించారు. ఈ సవరించిన డైలాగులతో ఉన్న ఓ వీడియో ఇప్పుడు ట్విటర్‌లో చక్కర్లు కొడుతోంది. కింది వీడియోలో మీరు మార్చిన డైలాగులను వినవచ్చు.

# ఇక రాష్ట్ర ప్రభుత్వ హెలికాప్టర్ వాడను : పంజాబ్ గవర్నర్




చండీఘఢ్ : పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వానికి రాష్ట్ర గవర్నర్ మధ్య విభేదాలు తీవ్రతరమయ్యాయి. పంజాబ్ సీఎం భగవంత్ మాన్ తనను అసెంబ్లీ వేదికగా అవమానించారని గవర్నర్ భన్వరిలాల్ పురోహిత్ ఆరోపించారు. గవర్నర్ ఎన్నో లవ్ లెటర్లు రాస్తున్నారని రాష్ట్ర సీఎం మాట్లాడారని గుర్తుచేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ముఖ్యమంత్రి నుంచి సమాచారం కోరే హక్కు గవర్నర్‌కు ఉంటుందని స్పష్టం చేశారు. తానేమీ తన వ్యక్తిగత వివరాల కోసం సీఎంను అడగలేదని అన్నారు. రాజ్యాంగ నిబంధనలు, సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం తన లేఖలన్నింటికీ సీఎం బదులివ్వాలని తేల్చిచెప్పారు. తనకు హెలికాప్టర్ ఇచ్చారని సీఎం చెబుతున్నారని, తాను దీన్ని అధికారిక కార్యక్రమాలకే వాడుతున్నాను తప్ప వ్యక్తిగతంగా వాడుకోవడం లేదని అన్నారు. తాను రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలను సందర్శించగా ఆ సమయంలో తన వెంట పంజాబ్ అధికారులు కూడా ఉన్నారని చెప్పారు. ఇక తాను పంజాబ్‌లో ఉన్నంతవరకూ రాష్ట్ర ప్రభుత్వ హెలికాప్టర్‌ను ఉపయోగించనని గవర్నర్ భన్వరిలాల్ పురోహిత్ ప్రకటించారు.

# ఆ ఇంటి నుంచి రెండు రోజులుగా పెద్ద సౌండ్‌తో మ్యూజిక్.. వచ్చి చూసిన పోలీసులు షాక్



లక్నో: ఒక ఇంటి నుంచి రెండు రోజులుగా ఆగకుండా పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ వినిపిస్తున్నది. దీంతో పొరుగింటి వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ ఇంటికి చేరుకున్న పోలీసులు లోపలకు వెళ్లి చూసి షాక్ అయ్యారు. ఒక మహిళను బంధువులు చిత్రహింసలకు గురి చేసి హత్య చేసినట్లు తెలుసుకున్నారు. ఆమె అరుపులు బయటకు వినిపించకుండా పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ ప్లే చేసి ఉంచేసినట్లు గ్రహించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. 23 ఏళ్ల సమీనా సోమవారం ఘజియాబాద్‌లోని సిద్ధార్థ్ విహార్‌లో ఉన్న బంధువులైన హీనా, రమేష్ ఇంటికి వెళ్లింది. వారి కుమారుడి పుట్టిన రోజు వేడుకలో పాల్గొంది.

కాగా, ఆ ఇంట్లో రూ.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు మాయమయ్యాయి. దీంతో సమీనా చోరీ చేసినట్లు హీనా, రమేష్ అనుమానించారు. కర్రలు, రాడ్లతో ఆమెను కొట్టారు. అలాగే బంగారు ఆభరణాలను ఎక్కడ దాచిందో చెప్పాలంటూ బ్లేడ్‌తో ఆమె శరీరంపై గాట్లు పెట్టారు. ఆ మహిళ అరుపులు బయటకు వినిపించకుండా పెద్ద శబ్దంతో మ్యూజిక్‌ను ప్లే చేశారు. అయితే ఆ దంపతుల చిత్రహింసలను తట్టుకోలేక సమీనా చనిపోయింది. దీంతో భయపడిన హీనా, రమేష్ మ్యూజిక్‌ను ఆఫ్ చేయకుండా అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు, గత రెండు రోజులుగా ఆ ఇంటి నుంచి ఆగకుండా పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ వస్తుండటంతో పొరుగున ఉన్న వారు అనుమానం వ్యక్తం చేశారు.

# కేసీఆర్‌ను దించేందుకు ఇది పునాది

మొదటి పేజీ తరువాయి

అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రేణుకా చౌదరి, భట్టి విక్రమార్క సహా పార్టీ నేతలందరి సూచనల మేరకు పొంగులేటి శ్రీనివాస్ సహా ఆయన అనుచరగణాన్ని పార్టీలోకి ఆహ్వానించామని చెప్పారు. త్వరలోనే ఖమ్మం జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీని త్వరలోనే కలిసి అన్ని రాజకీయ పరిణామాలు వివరిస్తామని, అనంతరం ఖమ్మం సభ ఉంటుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ చేరిక అనేది తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు అందించడానికి ఉపయోగపడుతుందని తాము విశ్వసిస్తున్నామని తెలిపారు. క్రిష్ణా పరివాహక ప్రాంతం మొత్తం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడడానికి సిద్ధంగా ఉందని వివరించారు. యూఏపీఏ (ఉపా) చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తూ విమలక్క సహా ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై పెట్టిన దేశ ద్రోహ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ పేరుతో దోపిడీ చేస్తున్నారని, కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందని విమర్శించారు. రాష్ట్రంలో వరికి సరైన గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

**– కోమటి రెడ్డి విమర్శలు**

ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పాలన పట్ల విమర్శలు చేశారు. అప్పులు తీసుకొచ్చి రోడ్లు కూడా వేయలేదని అన్నారు. బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని ఎంపీ కోమటిరెడ్డి విమర్శించారు. ధరణి పేరుతో రైతులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. తమకు అధికారం కాదని, ప్రజల బాగోగులే ముఖ్యం అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. తొలుత రేవంత్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ఇద్దరూ ఇతర నేతలతో కలిసి బయలుదేరి ముందు జూపల్లి క్రిష్ణారావు నివాసానికి వెళ్లారు. జూపల్లి నివాసంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఆయన కుమారుడు రాజేష్ రెడ్డితో భేటీ అయ్యారు. జూపల్లి ఇంటి నుంచి తిరిగి నేతలంతా కలిసి పొంగులేటి ఇంటికి వెళ్లారు. మరోవైపు నల్గొండ జిల్లాకు చెందిన శశిధర్ రెడ్డి , వేముల వీరేశంలను కూడా పార్టీలో చేర్చుకోవాలనుకున్నారు. కానీ వీరి చేరికలపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. తన జిల్లాకు సంబంధించిన చేరికలపై తనతో సంప్రదించకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలియడంతో ముందుగా రేవంత్ రెడ్డి కోమటిరెడ్డి ఇంటికే వెళ్లారు.

# గడప గడపకూ వర్క్‌షాప్‌లో సీఎం జగన్ సీరియస్

మొదటి పేజీ తరువాయి

మీరు బాగా పనిచేస్తే పార్టీకి ఉపయోగం ఉంటుంది. అలా జరగకపోతే మిమ్మల్ని మార్చడం మినహా నాకు వేరే ప్రత్యామ్నాయం ఉండదని స్పష్టం చేశారు.

**– టిక్కెట్ ఇవ్వలేకపోతే నేను బాధ్యుడిని కాదు**

మీ పనితీరు బాగోలేని పక్షంలో టిక్కెట్లు ఇవ్వను చివరిలో మీరు నన్ను బాధ్యుడిని చేయవద్దని ఎమ్మెల్యేలకు జగన్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు మనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని ఇందుకు దీటుగా సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా మనం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగించుకొని అబద్దాలు, విషప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రెండు రోజుల్లో ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ ఛాలెంజ్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతీ సచివాలయానికి ఎమ్మెల్యే, అధికారులు వెళ్లి కూర్చొని ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. వారు అడిగిన ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. జనం అడిగిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. అధికారులు కూడా వాటిని పరిష్కరించాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

**– ప్రజల్లోకి వెళ్లడంపై దిశానిర్దేశం చేశారన్న వైసీపీ నేతలు**

మరోసారి ఎప్పుడు వర్క్ షాప్ జరుగుతుందో స్పష్టత లేదు కానీ ఎమ్మెల్యేలతో వన్ టు వన్ భేటీలు నిర్వహించాలని జగన్ నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. జగన్ ఆగ్రహానికి గురైన పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలు.. పార్టీ ఖరారు చేసిన ఇతర కార్యక్రమాల వల్ల గడప గడపకూ తరచూ వెళ్లకేపోయారన్న వాదన వినిపిస్తోంది.

# వ్యక్తి వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో విద్యదే ప్రముఖ పాత్ర





**మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్)**

సంస్కృతిని వారసత్వాలకు అందిస్తూ సామాజకీయం చేయడం విద్య యొక్క ప్రాథమిక ఉద్దేశమని, విద్య అంటే మానవునిలో దాగివున్న అంతర-జ్ఞానాన్ని వెలికి తీయడమని కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చదువు పండగ కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గోన్న ఆయన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రకృతి ప్రతి మానవునికీ అంతర-జ్ఞానాన్ని ప్రసాదించిందని దానిని సానబెట్టి వెలికి తీయడమే విద్య యొక్క ముఖ్య పని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న సామాజిక కార్యకర్త పార్థసారధి మాట్లాడుతు విద్య అనగా బోధన నిర్ధిష్ట నైపుణ్యాల అభ్యాసనల సమీకరణమని తెలిపారు. ఇంకను విశాలమైన భావంలో, పరిజ్ఞానాన్ని, ధనాత్మక తీర్పును, జ్ఞానాన్ని ఇవ్వడం. విద్య యొక్క ప్రాథమిక ఉద్దేశమని అన్నారు. నేడు స్త్రీలు చదువు కోవడం వల్ల కుటుంబాన్ని, ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా తనంతట తాను నిలబడే శక్తిని సంపాదించిందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి మాట్లాడుతు జీవితంలో ఏ ఆపద వచ్చినా కష్టాలపాలు కాకుండా ధైర్యంగా నిలబెట్టేది ఒక విద్య మాత్రమే అని అన్నారు. స్త్రీ విద్య, స్త్రీ సంపద అనేది పిల్లల భవిష్యత్తుకి, కుటుంబ భవిష్యత్తుకు, సమాజ శ్రేయస్సుకు, దేశ ప్రగతి పునాదికి ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం స్కూల్ అసిస్టెంట్ బి.రాంమోహన్ మాట్లాడుతు ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగి విజయం సాధించాలంటే మెరుగైన విద్య చాలా అవసరమని అన్నారు. విద్య ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడమే కాక వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో సహాయపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో పాఠశాల విద్య గొప్ప పాత్ర పోషిస్తుందన్నారు. ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, ఉన్నత మాధ్యమిక విద్య వంటి మూడు విభాగాలుగా విభజించబడిన విద్య యొక్క అన్ని విభాగాలు వాటి స్వంత ప్రాముఖ్యత, ప్రయోజనాలను కలిగి ఉన్నాయని వివరించారు. ప్రాథమిక విద్య జీవితాంతం సహాయపడే పునాదిని సిద్ధం చేస్తుంది, మాధ్యమిక విద్య తదుపరి అధ్యయనానికి మార్గాన్ని సిద్ధం చేస్తుందని అలాగే ఉన్నత మాధ్యమిక విద్య భవిష్యత్తు, మొత్తం జీవితానికి అంతిమ మార్గాన్ని సిద్ధం చేస్తుందని తెలిపారు. అలాగే విద్య భవిష్యత్తులో మనం ఎలాంటి వ్యక్తిగా ఉండాలనేది నిర్ణయిస్తుందని వివరించారు. తల్లితండ్రులు విద్య యొక్క గొప్పదనాన్ని గుర్తించి తమ పిల్లలను విద్యపట్ల ఆకర్శితులయ్యే విధంగా ప్రోత్సహించి వారి భవిష్యత్ కు బంగారు బాట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కిషన్, వెంకట్రాముడు,సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు

## - నేడు తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం





**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా అయ్యప్ప గుడిలో పూజలు చేసి, మిషన్ కాంపౌండ్ ఎంబి చర్చ్ లో ప్రార్థనలు, తరువాత ఏకె టౌన్ షిప్ మజీద్ లో నమాజ్ అనంతరం నర్ఖూడ లో గల అమ్మపల్లి గుడి లో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడతెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు – నేడు తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవర్ ఆర్డీఓ చంద్రకళ , మున్సిపల్ చైర్ పర్సన్ శ్ర కొలన్ సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ , ఎ.ఎం.సి చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , సీనియర్ నాయకులు గణేష్ గుప్తా , మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు , జెడ్పీటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్ , ఎంపీపి జయమ్మ శ్రీనివాస్ , వైస్ ఎంపీపి నీల మోహన్ , కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్ , అజయ్ , ఆయిల్ కుమార్ అమృత సుధాకర్ రెడ్డి , జాంగీర్ , కో ఆప్షన్ మెంబర్ సంతోష ప్రభాకర్ , అస్లామ్ , బి.ఆర్.ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి , గడ్డం శ్రీనివాస్ , కొనమోళ్ల శ్రీనివాస్ , హన్మంతు , మురళి , ప్రసాద్ , అంజద్ , తాజ్ బాబా, మరియు సీనియర్ నాయకులు,యువనాయకులు, కార్యకర్తలు, తదితరులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యేమాట్లాడుతూ.తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని దశదిశలా చాటేలా పుణ్య క్షేత్రాలను అభివృద్ధి చేస్తున్న మన ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ భూలోక వైకుంఠం యాదగిరి దివ్యక్షేత్రం.. అద్భుతమైన శిల్పకళతో యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణం. సమైక్య పాలనలో ఆదరణ లేక ప్రాభవాన్ని కోల్పోయిన దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు స్వరాష్ట్రంలో పునర్వైభవంసంతరించుకుంటున్నాయి. కేసీఆర్ సర్కారు కృషితో ఓ వెలుగు వెలుగుతున్నాయి. ప్రజల్లోనూ ఆధ్యాత్మికత వెల్లివిరిస్తున్నది.అన్నారు.

# ఉద్యమకారులను గుర్తించేదాకా ఉద్యమం ఆగదు : గూడేల్లి యాకయ్య



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)**

తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం జరిగేదాకా ఉద్యమం సాగించాలని నిర్ణయించుకున్న రుద్రంపూర్ జేఏసీ బృందానికి తెలంగాణ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సాధన కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ అభినందనలు తెలిపారు. రుద్రంపూర్ లో అమరవీరుల స్తూపం వద్ద ఒకరోజు జరిగిన నిరాహార దీక్షలో పాల్గొని వారికి మద్దతు తెలిపిన ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 12 వర్ధంతిని పురస్కరించుకొని రుద్రంపూర్ జేఏసీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లు అర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆయన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉన్నామన్నారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని నమ్మి పాలు తాగే పసికూన నుండి మూడు కాళ్ల ముసలమ్మ వరకు అందరూ జై తెలంగాణ అంటే జై జై తెలంగాణ అని సబ్బండ వర్గాల ప్రజల నినదిస్తేనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అది ఏమాత్రం సీఎం కేసీఆర్ మరిచిపోరాదని అన్నారు. మాయ మాటలతో ఉద్యమ సమయంలో సమైక్యాంధ్రప్రదేశ్లో మాట్లాడుతుంటే తెలంగాణ వస్తే చాలని గొంతెత్తి కొట్లాడినం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న తరుణంలో అమర వీరులను తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తున్నారని అన్నారు. ఉద్యమకారులను విస్మరించడాన్ని నిరసిస్తు రుద్రంపూర్ జేఏసీ కన్వీనర్ గూడెల్లి యాకయ్య ఆధ్వర్యంలో పలు డిమాండ్ల పైన తెలంగాణ అమరవీరులు స్ఫూర్తి ప్రాంగణం వద్ద ఒకరోజు దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్షలో తెలంగాణ క్రాంతి, ధన్బాద్ సర్పంచ్ బానోతు రాందాస్, కలకోట ఐలయ్య, ఎండి యూసుఫ్, బొట్ల ప్రసాద్, ఆట శ్రీకాంత్, ఏ రాములు, గరిగ శంకర్, ఎండి జలీల్, అంకుష్, బి నారాయణ, మహిళ మురళి, బన్న పద్మ, కార్యక్రమమునకు రుద్రంపూర్ మొదటి పౌరుడు గుమ్మడి సాగర్, టీబీజీకే వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, పూల రవీందర్, ఉద్యమకారులకు పూలమాలలు వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ బిజెపి నాయకులు కోనేరు చిన్ని, జేఏసీ నాయకులు జీవీకే మనోహర్, మేరెడ్డి జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, ఉద్యమ నాయకుడు తాళ్లూరి వెంకటేశ్వర్లు, తెలంగాణ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సాధన కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఇమంది ఉదయ్ కుమార్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ సంకు బాపన అనుదీప్, మల్లెల రామనాథం, ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ రషీద్, పాల్వంచ శీను, వీరబాబు అశోక్ నగర్ గ్రామ సర్పంచ్ నరేష్ గౌతమ్పూర్ సర్పంచ్ పోడియం సుజాత ధన్బాద్ సర్పంచ్ బానోత్ రాందాస్ ఎంపిటిసి మల్లికార్జున్ వైస్ ఎంపీపీ గారు తోటరాజు పొన్నగంటి రాజు, బార్ సంపత్, మందుల జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్-గూడూరు వెస్ట్ శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు భోజన పంపిణీ



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)**

గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ నందు రోటరీ క్లబ్-గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, డి.ఆర్.యుసిసి మెంబర్ డాక్టర్ శ్యామసుందర్ రావు(మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వంతో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ బండి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ మయూరి శ్యామ్ యాదవ్ ప్రతి నెలలో ఒకరోజు వారి తల్లి గారి జ్ఞాపకార్థం ఈ వృద్ధాశ్రమం నందు మరియు మై ఫ్రెండ్స్ అసోసియేషన్ నందు భోజనాలు పంపిణీ చేయడం జరుగుతుందని, నిర్విరారముగా ఈ కార్యక్రమం మయూరి శ్యామ్ యాదవ్ చేపట్టడం చాలా గొప్ప విషయమని, నేడు రోటరీ క్లబ్-గూడూరు వెస్ట్ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టినందుకు మయూరి శ్యామ్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతినెల ఈ భోజనాలు ఏర్పాటు చేసే కార్యక్రమం ఆనవాయితీగా మా తల్లి గారి జ్ఞాపకార్థం చేపడుతూ ఉన్నానని, బండి ధనుంజయ రెడ్డి కోరిక మేరకు రోటరీ క్లబ్-గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో నేడు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. రొటేరియన్ వాసు గౌడ్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరానికి 100 కార్యక్రమాలు దగ్గరగా ఉన్నామని, బండి ధనుంజయ రెడ్డి ప్రెసిడెంట్ అయిన తర్వాత ఈ 100 కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా రోటరీ క్లబ్-గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడతామని, ఈరోజు ఈ వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేసిన మయూరిశ్యామ్ యాదవ్ కు ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలరాం రెడ్డి, హరినాథ్ రెడ్డి, పద్మ మ్యాచింగ్ సెంటర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన హోమ్ మినిస్టర్ మెహమూద్ అలీ






**కాప్రా(ప్రశ్నన్యూస్)**

కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చర్లపల్లి పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర హోంశాఖ మంత్రి మెహమూద్ అలీ, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ,రాచకొండ సీపీ డీఎస్ చౌహన్ ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డితో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్న చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి. ఈ సందర్భంగా బొందు శ్రీదేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ఇదివరకు లేని విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ కాన్సెప్ట్ ని తీసుకొచ్చారని,అలాగే మహిళలకు పెద్దపీట వేసి, మహిళలకు రక్షణకై షీ టీం లను ఏర్పాటు చేసిన ఘనత మన సీఎం కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ జానకి, ఏ సీపీ వెంకట్ రెడ్డి, కుషాయిగూడ సిఐ ప్రవీణ్ కుమార్,కీసర సీఐ రఘువీర్ రెడ్డి ,చర్లపల్లి నూతన ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, నూతన ఎస్సై శేఖర్, ప్రసాద్. బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధిగా మ్యాడం బాలకృష్ణ

## - ఉత్తర్వులు జారీ చేసిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా మ్యాడం బాలకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మ్యాడం బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఆయన పార్టీలో పీసీసీ ప్రతినిధిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. రాష్ట్రంలోని ముప్పై మూడు జిల్లాల నుండి ఒక్కొక్కరిని పిసిసి అధికార ప్రతినిధిగా నియమించారు. మెదక్ జిల్లా నుండి మ్యాడం బాలకృష్ణ కు ఈ అవకాశం కల్పించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేస్తా: పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడమ్ బాలకృష్ణ తెలంగాణలో కాంగ్రెస్ అనుకూల పవనాలు ఇస్తున్నాయని, మెదక్ జిల్లాలోని అన్నీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ప్రకటించారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ దామోదర్ రాజనర్సింహ, కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్ పార్లమెంటరీ ఇంచార్జ్ జగదీష్, అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ భూపతిరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తార్నాక నారాయణ సిఓ పాఠశాలలో యోగ దినోత్సవం



**తార్నాక (ప్రశ్న న్యూస్):**

అంతర్జతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తార్నాక నారాయణ పాఠశాలలో విద్యార్థులు యోగాసానాలు ప్రదర్శించారు. పద్మాసనం, వజ్రాసనం, చక్రాసనం వంటి తదితర ఆసనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటేష్ మాట్లాడుతూ యోగాసనాలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. యోగా శరీరానికి దివ్య ఔషధంలా పనిచేస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి యోగా, మెడిటేషన్ చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది అని అన్నారు. కావున ప్రతి రోజు యోగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం బాల పరమేశ్వర్, కోఆర్డినేటర్ ఆజాద్, డీన్ శశిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆక్రమణల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## -ఆక్రమణలను ప్రోత్సాహించం

## - గూడూరు మున్సిపల్ కమీషనర్ తోట సాయినాథ్

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్ )**

గూడూరు పట్టణం లో ఆక్రమణలు పెరగకుండా పట్టణ పౌరులే స్వచ్ఛంధం గా సహకరించాలని గూడూరు మున్సిపల్ కమీషనర్ తోట. సాయినాథ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా విలీన పంచాయతీ లలో మున్సిపల్ నిబంధనలు, చట్టాల పట్ల సరైన అవగాహన లేక కొందరు పాత పద్దతిలోనే నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలో చట్ట బద్ధంగా తీసుకున్న సరైన అనుమతులు ద్వారానే విస్తరణలు, నిర్మాణ పనులు చేయాల్సి ఉంటుందన్నారు. ఆక్రమణలను ప్రోత్సాహించడం లేక పక్షపాత ధోరణిలో తొలగించడం జరుగదన్నారు. మున్సిపల్, పంచాయతీ నిబంధనలకు వ్యత్యాసం తెలియక కొందరు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది వట్ల అపోహాలకు గురవుతున్నారన్నారు. గూడూరు పట్టణం మరియు శివారు ప్రాంతాలలో పారిశ్రామిక వాడలు, ఇతర అభివృద్ధి పనులు జరుగనున్న దృష్ట్యా విస్తరమైన రోడ్లు ఎంతో అవసరమని కమీషనర్



తెలిపారు. ప్రజలందరూ సహృదయం తో స్పందించి అర్థం చేసుకుని రోడ్డు వైపు ఆక్రమణ ను స్వచంధం గా నియంత్రించుకుని సచివాలయ సిబ్బంది, గూడూరు మున్సిపాలిటీ కి సంపూర్ణ సహకారం అందించాలని కమీషనర్ సాయినాథ్ కోరారు.

ప్రజాప్రశ్న

గురువారం, జూన్ 22, 2023

# సంపాదకీయం

## రాజ్యాంగ సంస్థల దుర్వినియోగం

కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను మరోసారి ప్రయోగించి దేశ వ్యాప్తంగా ప్రతిపక్ష నాయకులను బిజెపి టార్గెట్ చేసింది. వారిపై ఇన్‌కమ్ టాక్స్ (ఐటి), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులు చేసింది. ఒకేసారి వందల మంది అధికారుల మోహరింపుతో సోదాలు నిర్వహించి, విపక్షనాయకుల గుండెల్లో భయోత్పాతాన్ని సృష్టించటమే బిజెపి ఎత్తుగడ. విపక్షాలను బెదిరించేటందుకు ఇడి, ఐటి, సిబిఐలను అస్త్రాలుగా ఉపయోగించుకొంటుంది. ప్రతిసారీ ఏదో ఒక సాకులు, ఆరోపణలు తెరపైకి తేవటం, విపక్ష నేతలు, వారి సన్నిహితుల ఇళ్ళలో ఇడీ సోదాలు జరపటం బిజెపి ట్రేడ్ మార్కుగా మారింది. ఈ సోదాలు రోజుల తరబడి కొనసాగిస్తూ విపక్షాలను విచారణ పేరుతో 8 10, 11 గంటలు ఏకబిగినా ప్రశ్నల పరంపరతో వేధించడమే ఈ సంస్థలు పనిగా పెట్టుకున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సారథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నట్లు ఇటీవల పరిణామాలు చూస్తేనే స్పష్టమవుతుంది. ఈ మధ్య ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న ఏ రాష్ట్ర పర్యటనకు వెడితే, ఆ రాష్ట్రంలో ఈ సంస్థలు వాలిపోతున్నాయి. ఉదాహరణకు తమిళనాడులో ఇటీవల అమిత్ షా రాష్ట్రంలో పర్యటించిన రెండు రోజులకే ఇడి ఆ రాష్ట్ర విద్యుత్, ఎక్సైజ్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ (47)ని లక్ష్యంగా చేసుకుంది. ఆయన ఇల్లు, సన్నిహితులు ఇళ్ళు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక, సుదీర్ఘ విచారణ అనంతరం మనీలాండరింగ్ కేసులో సెంథిల్ బాలాజీని అరెస్టు చేసింది. అమిత్ షా ప్రోద్బలంతోనే ఈ ఇడిల దాడులు జరుగుతున్నాయని అధికార డిఎంకె నేతలు ఆరోపించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 14న అమిత్ షా పర్యటించారు. అదే రోజు సిబిఐ కూడా రంగంలోకి దిగింది. ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన కేసులో తృణమూల్ కాంగ్రెస్ ఎంఎల్ఎ జిబిఎన్ కృష్ణ సాహెూ ఇంట్లో సోదాలు జరిపింది. నాలుగో తేదీన మరో కీలక నేత, ఎంపి అభిషేక్ ముఖర్జీ సన్నిహితుడు సంజయ్ కృష్ణ భద్ర, టిఎంసి నేతల ఇళ్ళలో సిబిఐ సోదాలు చేసింది. అలాగే బీహార్‌లో జెడియు,- ఆర్‌జెడి కూటమి అధికారంలో ఉన్న బీహార్‌లో ఫిబ్రవరి 25న అమిత్ షా పర్యటించారు. మార్చి 10న బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజశ్రీ యాదవ్, ఆర్‌జెడి ఎంఎల్ఎ మాజీ సిఎం లాలూ ప్రసాద్ యాదవ్ సన్నిహితుడు సయ్యద్ అబు దోజానా ఇళ్లలో ఇడి సోదాలు చేపట్టింది. మార్చి 11న తేజస్వి యాదవ్‌కు, సిబిఐ సమన్లను ఇచ్చింది. ఏప్రిల్ 2వ తేదీన మరోసారి అమిత్ షా బీహార్ పర్యటించారు. ఆ తర్వాత కూడా కేంద్రం దర్యాప్తు దాడులు కొనసాగాయి. అలాగే జారండ్‌లో ఫిబ్రవరి 4వ తేదీన అమిత్ షా పర్యటించారు. ఫిబ్రవరి 21న గ్రామీణ అభివృద్ధి శాఖలో అక్రమాలు జరిగాయంటూ ఇడి దాడులు చేపట్టింది. మార్చి 4, మే 30 తేదీల్లో వివిధ కేసుల్లో ఇడి రైడ్ జరిపింది. సెంథిల్ బాలాజీ అరెస్టును విపక్షాలు ఖండించాయి. అరెస్టు చేసిన విధానం అభ్యంతరకరమని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అన్నారు. సిబిఐ, ఇడిలకు 'బీజేపీ సైన్యం' అని పేరు పెడితే బాగుంటుందని ఆయన విమర్శించారు. ఈనెల 23న జరగనున్న 'విపక్షాల సమావేశాన్ని' దెబ్బ తీయటానికి బిజెపి తమ దర్యాప్తు సంస్థలను ఉసిగొలుపుతున్నదని సెక్యూలర్ ప్రోగ్రెసీవ్ అలయన్స్ ఆరోపించింది. శివసేన (ఉద్ధవ్ థాక్రే గ్రూపు ) ఎంపి సంజయ్ రౌత్ స్పందిస్తూ బిజెపి నేతల అవినీతిపై ఆధారాలతో సహా కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసినా ఇడి, ఐటి లాంటి సంస్థలు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని అన్నారు. ఇడి చర్యలు, బిజెపి చేస్తున్న రాజకీయ వేధింపులని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. బిజెపి ఇంత చేస్తున్నా రాబోయే ఎన్నికల్లో తమిళనాడులో ఎంత మాత్రం గెలవలేదని అన్నారు. 'బిజెపి నాయకులు మూరు?లు' వారు స్వర్గంలో వివరిస్తున్నారని' సిపిఐ జనరల్ సెక్రెటరీ డి.రాజా వ్యాఖ్యనించ్చారు. ఈ రాజ్యాంగ సంస్థలు చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా సోదాలు చేస్తే ఎవరూ తప్పుపట్టరు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ రాజకీయ ప్రేరణతో దాడులు, వేధింపులు చేస్తేనే ఈ రాజ్యాంగ సంస్థల ప్రతిష్ఠ దెబ్బ తింటుంది. దేశంలో బిజెపి ఫాసిస్ట్ పాలన సాగిస్తుంది. ఈ బిజెపి పాలనలో ప్రజల ఆర్థిక, సామాజిక సమస్యలపై మాట్లాడితే అపరాధం. ప్రజాస్వామిక హక్కుల గురించి మాట్లాడితే నేరం, పౌరహక్కుల అణచివేతపై ఉద్యమిస్తే తీవ్రవాది, వారిని అర్బన్ నక్సలైట్లు అంటూ ముద్ర వేస్తుంది. యూనివర్సిటీ ప్రొఫెసర్లు, మేధావులు, జర్నలిస్టులు, కవులు, కళాకారులపై అక్రమ కేసులు పెట్టింది. వారిని జైళ్ళలో నిర్బంధించింది. ఈ దేశ పౌరులుగా భారత రాజ్యాంగ ప్రకారం, ప్రజా స్వామ్యపంథాలో నడవాలని కోరుకునే హక్కు, బాధ్యత మనకు వుంది. ప్రజలు, పౌర సంఘాలు, విద్యార్థులు, మేధావులు, ప్రతిపక్షాలు, కార్మిక, కర్షక సంఘాలు ప్రజాస్వామిక చైతన్యంతో శాంతియుత మార్గంలో ముందుకు నడవాలి. ఉమ్మడి, ఐక్య కార్యాచరణతో ఉద్యమాలు, పోరాటాల ద్వారానే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక హక్కులను మనం కాపాడుకోగలం.

## మా సాగు భూములకు రక్షణ కల్పించండి వాడవాపురం సారయ్య



**ఏటూరు నాగారం(ప్రశ్న న్యూస్)**

ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండలంలో ఏజెన్సీ ప్రాంతంలో సాగు చేసుకుంటున్నా తమ వారసత్వ భూములకు రక్షణ కల్పించాలని బుధవారం రోజున నిరసన వ్యక్తం చేశారు ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షుడు వడకపురం సారయ్య కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు సిపిఐ పార్టీ నాయకులు నా సార్ బీఎస్పీ మండల అధ్యక్షుడు ఏం పెల్లి రాజు డీఎస్పీ నాయకులు వివిధ కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో రైతులు బేటాయించి ధర్నా నిర్వహించారు ముందుగా రైతు సంఘం నాయకులు వడకపురం సారయ్య చిటమట రఘు మాట్లాడుతూ ఏటూరు నాగారం లోని ఆకుల వారి ఘనపురం 209 సర్వే నెంబరు ప్రభుత్వ భూమిని గత 50 సంవత్సరాలుగా ఎస్సీ బీసీ కులాలకు చెందిన అనేకమంది రైతులు సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు ఆకుల వారి గణపురం శివారులోని 209 సర్వే నెంబర్ లోని 125 ఎకరాల చెరువు శిఖం భూమిని ఐటీడీఏ పీవో గా విధులు నిర్వహిస్తున్న గౌతమ్ తమకు పట్ట ఇచ్చినారు కాగా గత కొద్ది రోజులుగా గిరిజనులు సర్వే నెంబరు 2009 లోని 65 ఎకరాల గిరిజన నేతరుల భూమిని బలవంతంగా తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు గత 60 70 సంవత్సరాలుగా గిరిజనులు గిరిజనేతనులు అన్నదమ్ములుగానే కలిసి ఉన్నామని కావాలనే కొంతమంది వలసవాదులు ఉద్దేశపూర్వకంగానే గిరిజనులకు గిరిజనేతరులకు భూమి వివాదం సృష్టిస్తున్నారు ఇప్పటికైనా సదరు సంబంధిత శాఖ అధికారులు స్పందించి గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా న్యాయం చేయాలని రైతు సంఘం అధ్యక్షులు కోరారు అనంతరం తమ భూములకు రక్షణ కల్పించాలని ఐ టి డి ఏ ఏ ఓ రఘుకు వినతి పత్రం అందించారు అనంతరం రైతులు రైతు సంఘాల నాయకులు ఏటూర్ నాగారం రెవిన్యూ కార్యాలయం చేరుకొని తమకు న్యాయం చేయాలని మండల తాసిల్దార్ వీరస్వామి కి తమ గోడును విన్నవించుకొని వినతి పత్రం అందించారు

## ఘనంగా యోగ డే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**

తొమ్మిదవ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఎంవీఎస్ ఇంజనీర్ కాలేజీ వైదిక్ స్కూల్ కారుణ్య భారతి ఆశ్రమం పూల్ బాగ్ చమన్ లక్ష్మేశ్వర టెంపుల్ యోగ సెంటర్ మిత్ర క్లబ్ యోగ సెంటర్ విక్టోరియా ప్లేగ్రౌండ్ యోగా సెంటర్ ఇమ్లీబన్ పార్క్ భారత్ భారత్ స్వామి మాన్ ట్రస్ట్ భాగ్యనగర్ దక్షిణ జిల్లా అధ్యక్షులు అనిల్ జి



సీనియర్ యోగ విస్తారకుడు సత్తయ్య యువభారత్ నరేష్ చారి యోగ సాధకులతో పలుచోట్ల యోగ శిబిరాలు యోగ దినోత్సవ కార్యక్రమం జరిగింది

## రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

### - ప్రతీ ఒక్కరూ యోగా పై దృష్టి సారించాలి ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య





**శంషాబాద్ ( ప్రశ్న న్యూస్)**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా కళాశాల లో విద్యార్థుల చే ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య తెలిపారు. రాజేంద్ర నగర్ లోని బుధవారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఎన్ సీసీ అధికారి స్వప్న ఆధ్వర్యం లో ఎన్ సీసీ కాడెట్స్ చేయోగా విన్యాసాలను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలశాల ప్రీనిపాల్ ఎర్ర అంజయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిత్యం యోగా కార్యక్రమాలు చేయాలి అన్నారు. యోగ వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శారీరక దృఢత్వం అలవడుతుంది అన్నారు. విద్యార్థి దశలోనే యోగా చేసినట్లయితే శారీరకంగా మానసికంగా ఉత్తేజితలవుతారని,అన్నారు యోగాసనాలు వేసిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఎర్ర అంజయ్య అభినందించారు.

## హెూళీ వేడుకలపై బ్యాన్ విధించిన పాకిస్థాన్ విద్యాశాఖ



ఇస్లామాబాద్: హెూళీ పండుగపై పాకిస్థాన్ లో బ్యాన్ విధించారు. పాకిస్థాన్ ఉన్నత విద్యా మండలి ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఉన్న వర్సిటీల్లో రంగుల పండుగ హెూళీతో పాటు ఇతర హిందూ పండుగలను నిషేధించింది.

ఖైద్ -ఈ- ఆజామ్ యూనివర్సిటీ లో విద్యార్థులు హెూళీ రంగులతో ఎంజాయ్ చేశారు. ఈ నేపథ్యంలో పాక్ విద్యా మండలి నిర్ణయం తీసుకున్నది. జూన్ 12వ తేదీన జరిగిన ఘటన పట్ల విమర్శలు వచ్చాయి. మెహ్రాన్ స్టూడెంట్స్ కౌన్సిల్ ఆ ఈవెంట్‌ను ఆర్గనైజ్ చేసింది. హెూళీ ఆడుతూ చిందులు వేస్తున్న విద్యార్థుల వీడియోలను యూనివర్సిటీ అఫీషియల్ పేజీలో పోస్టు చేశారు. దీంతో ఆ వేడుకపై దుమారం చెలరేగింది. కొందరు ఆహ్వానించగా, మరికొందరు వ్యతిరేకించారు.

## తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు గూడ అంజయ్య సాహిత్యం ప్రతీక : సీఎం కేసీఆర్

హైదరాబాద్ : తెలంగాణ ప్రముఖ కవి, రచయిత గూడ అంజయ్య వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు గూడ అంజయ్య సాహిత్యం ప్రతీక అని కొనియాడారు. తెలంగాణ గోసను తనదైన యాసలో పాటల ద్వారా స్ఫూర్తి రగిలించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక పాటల ద్వారా వారు చేసిన సాంస్కృతిక భావజాల వ్యాప్తి, ప్రజలను కార్యరంగంలోకి దూకేలా చేసిందని సీఎం అన్నారు. సామాన్యులను సైతం ఆలోచింపచేసే వారి పాటలు ప్రజలను ఆలోచింపచేసి చైతన్యపరిచి, సాంస్కృతికోద్యమానికి ఊపిరిలూదాయని సీఎం తెలిపారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ వైద్య, ఆరోగ్యరంగ దుస్థితికి 'నేను రాను బిడ్డో సర్కారు ధావాఖానకు' అనే వారి పాటకు నేటి తొమ్మిదేళ్ల ప్రగతి సమాధానంగా నిలిచిందన్నారు. వైద్య, ఆరోగ్య రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం



మహెూన్నతంగా తీర్చిదిద్దుతున్న విధానం, అందుకు అనుగుణంగా ఆ రంగాన్ని ప్రజలు ఆదరిస్తున్న తీరుకు నిదర్శనమని అన్నారు.

## పార్వతమ్మ దశ దిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్





**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)**

బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి అమ్మ పార్వతమ్మ గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. శంషాబాద్ మండల పరిధి లోని బుధవారం గొల్లపల్లి గ్రామానికి చెందిన తెరాస మండల అధ్యక్షులు చంద్రా రెడ్డి మాతృ మూర్తి మరణించిన విశయం విదితమే బుధవారం బహదూర్ గూడా పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరిగిన దశ దిన కర్మలో ఎంపీ రంజిత్ రెడ్డి , ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్న ,పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్ , రాష్ట్ర నాయకులు గణేష్ గుప్తా , అమృత సుధాకర్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ ముద్ద మల్లారెడ్డి , నీరటి రాజు ,బుర్కుంట సతీష్ , కర్ణం జ్ఞానేశ్వర్ , హనుమంత్ ముదిరాజు , బుచ్చి రెడ్డి , శ్రీకాంత్ యాదవ్ , జగన్ గౌడ్ ,మల్లేష్ ముదిరాజ్ , తోటరాములు , జిట్టే సిద్ధులు , పవన్ గౌడ్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

## రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం

### -మున్సిపల్ కమీషనర్ సాయినాథ్



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)**

గూడూరు పట్టణంలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని వారికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని రోటరీ భవన్ లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ పరిశుద్ధ కార్మికులను సన్మానించి బహుమతులను మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ చేతుల మీదుగా అందజేశారు. కమిషనర్ సాయినాథ్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని స్వర్గధామం మోక్షధామం నిర్వహణలో వారు చేస్తున్న సేవల అమోఘమని అన్నారు. వీరికి సహాయంగా మా పురపాలక సంఘ సిబ్బంది ద్వారా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా సహాయ సహకారాలు అందిస్తామని రాబోయే రోజుల్లో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కిరణ్ చక్రవర్తి ,దశరథ రామిరెడ్డి ,మల్లు విజయ్ కుమార్ రెడ్డి,శ్యామ్ యాదవ్,రాంప్రసాద్,బలరాం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు .

## గురుకులంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




**ములుగు (ప్రశ్న న్యూస్):**

ములుగు మండలంలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ యోగ డే సందర్భంగా బుధవారం యోగా డేను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు యోగ ఆసనాలు వేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యాదగిరి మాట్లాడుతూ యోగాతో విద్యార్థుల్లో మానసిక వికాసం పెరిగి దృఢంగా బలంగా మారి ఎలాంటి అనారోగ్యం రానివ్వకుండా తోడ్పడుతుందని సూచించారు మరియు విద్యలో ఉత్సాహంగా ఉంటారని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా యోగాసనాలు వేయాలని చెప్పడం జరిగింది

# మా పాఠశాలలో పుస్తకాలు లభించును

**- పాఠశాలలా వ్యాపార సంస్థల - ప్రైవేట్ పాఠశాలలు చేర్పిస్తే ఎన్ని బాధల**
**- డీఈఓ, ఎంఈఓ లకు పాఠశాలలో పుస్తకాలు అమ్మేది తెలవదా.?**



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)
గ్రేటర్ హైదరాబాదులో ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, పెన్సిల్లు, రబ్బర్లు, పెన్నులు, అమ్ముతుంటే పాఠశాలలో వీటిని పాఠశాలలో కొనవాల్సిందేనా? తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తానని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించిన ఇప్పటివరకు గ్రేటర్ హైదరాబాదులో ఉన్న పాత ప్రభుత్వ పాఠశాల తప్ప కొత్తగా ప్రభుత్వ పాఠశాలను నిర్మించిన దాఖలాలు ఎక్కడా లేకపోవడంతో గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలలకు పిల్లల్ని పంపిస్తే ఇష్టారాజ్యంగా అడ్మిషన్ ఫీజు నుంచి మొదలుపెడితే ఫీజులు, ఎగ్జామ్ ఫీజులు, స్కూల్ డెవలప్మెంట్ ఫీజులు, తమ పాఠశాలలో పుస్తకాలు కూడా కొనాలని ఇలా ఇస్తా రాజ్యాంగ ప్రైవేట్ పాఠశాలలో కిరాణా షాపుల కంటే కూడా దోచుకుంటున్నారని ఎమ్మార్పీ రేట్లకే పుస్తకాలు అమ్ముతున్నారని కిరాణా షాపులు అన్న ఎంఆర్పి రేట్ల కంటే ఒక ఐదు రూపాయలు తక్కువగా సరుకులు వస్తాయని మనం కొంటాము కానీ పాఠశాలలో మాత్రం ఒక్క రూపాయి కూడా తగ్గించకుండా ఇస్తా రాజ్యాంగ పుస్తకాలను తదితర వస్తువులను విచ్చలవిడిగా అమ్ముతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇస్తా రాజ్యాంగ ప్రవేట్ విద్యాసంస్థలు ఇలాంటి వ్యాపారాలను మొదలుపెట్టాయని ఎంఈఓ డీఈవోలు ఎందుకు వీరిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులను ఆదుకోవడానికి ఎన్నో సంస్థలు ఉన్నా కూడా ఆ సంస్థలు కూడా ఇలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలు తప్ప బయట ఎక్కడ కూడా పుస్తకాలు కొనవద్దని బయట పుస్తకాలు కొంటె పిల్లలను బడికి రానివ్వడం లేదని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దామంటే అక్కడ సీట్లు లేవని చెప్పడంతో గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తే చేర్పించిన పడి నుండి మొదలు పెడితే బుక్స్ వరకు అన్ని తమ పాఠశాలలో కొనాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలుపుతున్నారు. ఎమ్మార్పీ రేట్లు తప్ప తక్కువ రేట్లకు పుస్తకాలు అమ్ముతారు. వీరికి పుస్తకాలు డ్రస్సులు అమ్ముకోవచ్చని ప్రభుత్వం చెప్పిందా? లేక ఉన్నతాధికారులకు వాటాలు వెళ్తున్నాయా? మరి ఎందుకు పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకుంటూ లేరు? ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు అనుమతులు ఉన్న పాఠశాలలో కూడా పదవ తరగతి వరకు పిల్లలకు పాఠశాలలో పాఠాలు చెబుతున్నారని ఉన్నతాధికారులు అలాంటి స్కూల్ లపై ఎందుకు చర్యలు తీసుకుంటూ లేరు? విద్యాశాఖ అధికారులకు ఒకటి నుంచి ఏడు తరగతి వరకు ఎన్ని పాఠశాలలు ఉన్నాయో తెలియదా? అనుమతులు ఒక లెక్క పాఠశాలలో విద్యాబోధన ఒక లెక్క ఇది ఎక్కడి లెక్క? విద్యార్థులను అన్ని విధాల ప్రవేట్ పాఠశాలలు మోసగిస్తున్నాయని చదువు చెప్పే టీచర్లు కూడా 10 12వ తరగతి వరకు చదువుకున్న టీచర్లతో పదవ తరగతి విద్యార్థులకు చదువులు చెప్పిస్తున్నారని గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలలో పిల్లని చదివిస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా ఉచిత విద్యను అందించాలని విద్యాదానం మహాదానం అంటారు కానీ ఇక్కడ విద్యను ఎవరికి తోచిన విధంగా వారు పేద మధ్యతరగతి ప్రజల వద్ద నుండి అందినంత దోచుకుంటున్నారని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో ఇస్తా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు డ్రెస్సులు ఎవరైనా అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యాశాఖ అధికారులకు ఈ విషయం తెలిపిన వారు పట్టించుకుంటలేరు. విద్యాశాఖ అధికారులు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## రాగల మూడు రోజుల్లో తెలంగాణకు వర్ష సూచన..!



రాగల మూడురోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం నుంచి గురువారం వరకు కరీంనగర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహమూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. అలాగే గురువారం నుంచి శుక్రవారం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో పొద్దంతా ఎండలు దంచికొట్టగా.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఆహ్లాదకరంగా మారింది.

చల్లనిగాలులతో నగరవాసులు ఎండవేడి, వేడిగాలుల నుంచి ఉపశమనం పొందారు. మరో వైపు నల్గొండ, నాగర్ కర్నూల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరిలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

## ఆలయ పురోహితులు, గురుస్వాములను సన్మానించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బాగ్ అంబర్ పేటలోని శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు నీలకంఠ, అష్టమూర్తి, సురేష్, విష్ణు ఉన్నికృష్ణన్, గురు స్వాములు ఈశ్వర్, శేఖర్ రెడ్డి, స్వామి, శివ, వెంకట రెడ్డి, రమేష్, శేఖర్ గౌడ్ లను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఘనంగా సన్మానించారు.

## మోదీ, అమిత్ షా, నితీశ్‌కు హత్య బెదిరింపులు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ లకు బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీ పోలీస్ కంట్రోల్ రూమ్ కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి వారిని చంపుతామంటూ బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సదరు కాలర్ ను పట్టుకునే పనిలో పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బుధవారం ఉదయం 10:46 గంటల ప్రాంతంలో పోలీస్ కంట్రోల్ రూమ్ కు కాల్ వచ్చింది. రూ. 10 కోట్లు ఇవ్వకపోతే బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ను చంపేస్తానని కాల్ చేసిన వ్యక్తి బెదిరించాడు. నాంగ్లోయీ ప్రాంతం నుంచి ఆ ఫోన్ కాల్ వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

# వేగంగా మారుతున్న సమీకరణాలు కలిసొచ్చేదెవరికి

- ఎన్నికల వేల కీలక పరిణామాలు
- రైతులు ఉద్యోగులపై కేసీఆర్ కు ఒక్కసారిగా పెరిగిన ప్రేమ
- బీజేపి కాంగ్రెస్ పార్టీలలో ఎవరిది పైచేయి
- వచ్చే ఎన్నికల్లో ఏం జరగనుంది
- వ్యతిరేక ఓట్ల చీలికనే బీఆర్ఎస్ బలమా
- రానున్న రోజుల్లో రసవత్తరంగా మారనున్న రాజకీయ పరిణామాలు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)
ఎన్నికల ముందు రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుచున్నాయి. ఉహించని రీతిలో ఊపు మీద కొచ్చిన బీజేపీలో ఒక్కసారిగా స్థబ్దత నెలకొనగా కాంగ్రెస్ పార్టీలో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. అయితే అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి మేమే పోటీ దారులమని ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రకటించుకోవడం గమనార్హం. అయితే రాష్ట్ర బీజేపీ నేతల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు కాంగ్రెస్ కు కలిసివచ్చే అంశంగా మారింది. ఇదే పరిస్థితి కొనసాగితే బీఆర్ఎస్ కాంగ్రెస్ ల మధ్య ఎన్నికల సమరం నెలకొంటే కలిసొచ్చేదెవరికి అనేదే ముఖ్య అంశంగా మారింది.

**- ఎన్నికల వేళ కీలక పరిణామాలు**
రాష్ట్రంలో మరో మూడు నెలల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించగా ఈ కీలక సమయంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నిర్ణయాల్లో వేగం పెంచింది. రాజకీయంగా వ్యూహాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా రైతులు, ఉద్యోగులకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటు డీఏ ప్రకటించారు. నేడే, రేపో పీఆర్సీ ఏర్పాటు దిశగా నిర్ణయం జరగనుంది. మూడో సారి వంద సీట్లతో అధికారంలోకి వస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతీ సందర్భంలోను ధీమా వ్యక్త పరుస్తుండగా మరోవైపు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు వచ్చే ఎన్నికల్లో గెలుపు తమదేనని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం క్షేత్రస్థాయి పరిస్థితుల్లో మాత్రం స్పష్టమైన మార్పు కనిపిస్తోంది.

**- బీజేపీపై కాంగ్రెస్ పై చేయి సాదిస్తుందా**
కొద్ది రోజుల క్రితం వరకు రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీల మధ్య ఎన్నికల యుద్ధం వాతవరణం కనిపించింది. బీజేపీ అగ్రనేతలు వరుసగా రాష్ట్రంలో పర్యటిస్తు రాజకీయ వేడిని పెంచారు. అయితే కర్ణాటక ఎన్నికల తరువాత ఒక్క సారిగా పరిస్థితిలో మార్పు రాగ కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక గెలుపు కొత్త ఊపును ఇచ్చింది. ఎలాగైనా తెలంగాణలోను అధికారంలోకి రావాలనే పట్టుదల మొదలై నేతలంతా గతం కంటే భిన్నంగా కలిసి కట్టుగా పని చేస్తున్నారు.
ప్రస్తుతానికి కాంగ్రెస్ లో జరుగుచున్న పరిణామాలు కేడర్ లోను ఒత్త ఉత్సాహన్ని నింపుచున్నాయి. కానీ, బీజేపీ కేంద్ర నాయకత్వం ఇదే తరహాలో చూస్తూ కూర్చొనే అవకాశం లేదు. రంగంలోకి దిగటం ఖాయంగా కనిపిస్తుంది. అగ్రనేతల పర్యటనలు, కొత్త వ్యూహాలు పలిస్తే చివరి నిమిషంలో బీజేపీ పుంజుకొనే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి.

**- ఎన్నికల్లో ఏం జరగనుంది**
కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డిపై సీనియర్లకు ఆగ్రహం ఉన్నా ప్రస్తుతం ఉన్న ఊపులో అది బయట పడటం లేదు. ఎన్నికలు సమీపించే వేళ టికెట్లు ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైతే తమ మద్దతు దారుల ప్రాధాన్యత విషయంలో సహజమైన కాంగ్రెస్ తీరు బయటకు వచ్చే అవకాశం ఉందని విశ్వాసనీయ సమాచారం. ఇదే విషయం ఎన్నికల మేనేజ్ మెంట్ లో దిట్టలైన బీజేపీ అగ్రనాయకత్వానికి కలిసొచ్చే అవకాశం కానుంది. ఇటు బీఆర్ఎస్ మాత్రం ఈ రెండు పార్టీల్లో జరుగుతున్న పరిణామాలను క్షుణంగా గమనిస్తో ముందు ముందు అనుసరించాల్సిన వ్యూహాలకు పదును పెట్టే దిశగా అడుగులు వేస్తు బీజేపి,కాంగ్రెస్ పార్టీలు ప్రభుత్వం పైన ఏర్పడిన వ్యతిరేక ఓటును మాత్రమే చీల్చగలుగుతాయని లెక్కలు వేసుకుంటున్నారు. ఈ రెండు పార్టీలు పోటీ పడటం ద్వారా మరోసారి తెలంగాణలో తమకు అధికారం ఖాయమని ధీమాతో ఉన్నట్లు సమాచారం. ఇదే అంశాన్ని సర్వే నివేదికలు చెబుతున్న అంశాలని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. దీంతో, రానున్న రోజుల్లో రాష్ట్రంలో రాజకీయం పరిణామాలు మరింత ఆసక్తి కరంగా మారే అవకాశాలు లేక పోలేదు.

# చీకటి కొట్లలో ప్రజా మేధావులు



ప్రజామేధావుల మీద తప్పుడు కేసులు బనాయించడానికీ, విచారణ లేకుండా సంవత్సరాల తరబడి జైళ్లలో మగ్గేలా చేయడానికీ, బెయిల్ ప్రక్రియను క్లిష్టతరం చేసి, న్యాయస్థానాల మీద ఒత్తిడి తెచ్చి బెయిల్ మీద కూడ విడుదల కాకుండా చూడడానికీ ఒక్కమాటలో చెప్పాలంటే భిన్నాభిప్రాయం మీద దమననీతికి ప్రతీక భీమా కోరేగాం కేసు. ఆ కేసులో మొట్టమొదటి అరెస్టులు జరిగి జూన్ 6కు ఐదు సంవత్సరాలు. న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్, ఇంగ్లిష్ ప్రొఫెసర్ షోమా సేన్, సాంస్కృతిక కార్యకర్త సుధీర్ ధావ్లే, పరిశోధక విద్యార్థి రోనా విల్సన్, ఆదివాసి అధ్యయనాల పరిశోధకుడు మహేష్ రౌత్ 2014 జూన్ 6న ఈ కేసులో నిందితులుగా అరెస్టు చేయబడ్డారు. అక్షరాలా పద్దెనిమిది వందల ఇరవై ఐదు రోజులకు పైగా చీకటి కొట్లలో మగ్గుతున్నారు. వారిని అరెస్టు చేసిన మర్నాడు పత్రికాసమావేశంలో 'వారు భయంకరమైన నేరాలు చేశార'ని, 'ప్రధాని హత్యకు కుట్ర పన్నార'ని ఆరోపించిన పోలీసులు, ప్రభుత్వం అంత 'భయంకర నేరస్థుల' మీద విచారణ ప్రక్రియను ఐదు సంవత్సరాల్లో ఇసుమంత కూడా కదల్చలేదు. విడతలు విడతలుగా తయారుచేసిన ఇరవై వేల పేజీల చార్జిషీట్లలో ప్రధాని హత్యకు కుట్ర ఆరోపణ లేనే లేదు! ఏ కేసులోనైనా విచారణ ప్రారంభం కావడానికి జరగవలసిన చార్జెస్ ఫ్రేమ్ చేయడం (చట్టబద్ధంగా నిర్దిష్టమైన నేరారోపణలు నిర్ధారించడం) జరగనే లేదు! అంతటి 'మహా నేరాల' పైన ఐదు సంవత్సరాలు గడిచినా ఇంతవరకూ విచారణే ప్రారంభం కాకపోవడం హాస్యాస్పదం, అమానుషం. అసలు విచారణ జరిపే ఉద్దేశం లేదని, విచారణ జరపకుండా, బెయిల్ ఇవ్వకుండా ఏళ్ల తరబడి నిర్బంధంలో ఉంచి వాళ్ల గొంతు వినబడకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం కావచ్చునని ఐదేళ్లగా వ్యక్తమవుతున్న అనుమా నాలు రుజువవుతున్నాయి. భీమా కోరేగాం కేసులో ఆ ఐదుగురు మాత్రమే కాదు, మరొక పదకొండు మంది నిరపరాధులూ, ప్రజాపక్ష మేధావులూ (వరవరరావు, సుధా భరద్వాజ్, వర్నన్ గోంజాల్వేస్, అరుణ్ ఫరేరా 2018 ఆగస్ట్ నుంచి, ఆనంద్ తేల్తుంబ్డే, గౌతమ్ నవ్లాఖా 2020 ఏప్రిల్ నుంచి, హనీ బాబు 2020 జూలై నుంచి, రమేష్ గాయచోర్, సాగర్ గోరె?, జ్యోతి జగతాప్ 2020 సెప్టెంబర్ నుంచి) 'శిక్ష కాని శిక్ష' అనుభవిస్తున్నారు. ఆ పదహారు మందిలో ఒకరైన 84 సంవత్సరాల వృద్ధుడు, జెసూయిట్ ఫాదర్, ఆదివాసుల కోసం జీవితమంతా ధారపోసిన స్టాన్ స్వామి మీద 2020 అక్టోబర్ నుంచి 2021 జూలై దాకా అమలైన జైలుశిక్ష, విచారణ లేకుండానే మరణశిక్షగా మారింది. ఈ కేసు విచారణ జరపడం మీద ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందంటే, ఈ కేసులో నిందితుడిగా చూపిన ప్రశాంత్ బోస్‌ను 2021 నవంబర్‌లో జార?ండ్‌లో అరెస్టు చేసినప్పటికీ ఇప్పటికీ ఈ కేసులో న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టలేదు. ఈ కేసులోనే మరొక నిందితుడైన మిలింద్ తేల్తుంబ్డేను అరెస్టు చేసే అవకాశం ఉన్నా, 2021లో బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపారు. అంటే విచారణ జరగని, జరపని ఈ కేసులో ఇప్పటికే ఇద్దరికి మరణశిక్ష అమలైపోయింది! వరవరరావు, గౌతమ్ నవ్లాఖా అనారోగ్య కారణాల మీద, సుధా భరద్వాజ్, ఆనంద్ తేల్తుంబ్డే సాంకేతిక కారణాల మీద బెయిల్ దొరికి బయట ఉన్నప్పటికీ, వాళ్ల మీద కూడా దుర్భరమైన ఆంక్షలు కొనసాగుతున్నాయి.

ఈ కేసులో ప్రత్యేకంగా గుర్తించవలసిన అంశాలు రెండున్నాయి. ఒకటి అసలు ఈ కేసుకు పునాది ఏమీ లేకపోవడం. రెండు, అలా అది పునాది లేకుండా కట్టిన అబద్ధాల గాలిమేడ అని స్పష్టంగా కనబడుతున్నప్పటికీ, మన న్యాయవ్యవస్థ అట్టడుగు ప్రత్యేక విచారణ కోర్టు నుంచి అత్యున్నత సుప్రీంకోర్టు దాకా ఈ అన్యాయాన్ని ప్రశ్నించకపోవడం, తాత్సారం చేయడం, కాపాడుతూ రావడం.
ఈ కేసుకు పునాది లేదని, 'భయంకరమైన నేరాలకు' సాక్ష్యాధారాలుగా పోలీసులు చూపుతున్నవి ఫోర్జరీ పత్రాలని, ఏ కేసులోనైనా తప్పనిసరిగా ఉండవలసినవి నిస్సందేహంగా రుజువు చేయగలిగిన సాక్ష్యాధారాలు కాగా, ఈ కేసులో అటువంటి ఆధారం ఒక్కటి కూడ లేదని మొట్టమొదటి పోలీసు పత్రికా సమావేశం నాటి నుంచీ ఎందరో విశ్లేషించి చూపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588